


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 26 జూలై 2025 8 పేజీలు




### అర్హులైన ప్రతి కుటుంబానికి

# రేషన్ కార్డు అందజేత

- సాలూర, బోధన్ మండలలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్
- కెసిఆర్ ప్రభుత్వం పనికిరాని ప్రాజెక్టులు కట్టి డబ్బు వృధా చేసింది
- ఇందిరమ్మ బిల్లుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హెచ్చరిక



**సూర్య బోధన్ రూరల్**

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర, బోధన్ మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి లు లబ్ధిదారులకు

(మిగతా 2లో)



### నోటిఫికేషన్‌కు ముందే

# మొదలైన పార్టీల సమరం

- ముగ్గురు నేతలకు కీలకం
- మూడు పార్టీలకు సవాలుగా మారిన ఎన్నికలు







**సూర్య- బిక్కనూర్**

గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నాటి నుండి స్తబ్దుగా ఉన్న ప్రధాన పార్టీల నాయకులు రానున్న స్థానిక సంస్థల సమరానికి సిద్ధం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇప్పటికే సమీక్షా సమావేశాలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ నాయకులను ఎప్పటికప్పుడు గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై వివరించేలా కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో గెలుపొందేలా ప్రణాళికలు రచిస్తున్నాడు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శాసనసభ ఎన్నికలకు ముందు కుల సంఘాల భవనాలకు, ఆలయాల అభివృద్ధికి తన సొంత నిధులను కేటాయించి చాప కింద నీరులా ప్రచారం చేసి ఇద్దరు ముఖ్యమంత్రిలను ఓడించి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే తన గెలుపునకు సహకరించిన పార్టీ నాయకుల గెలుపునకు మరోసారి కుల సంఘాల సభ్యులకు రెండో విడత ఇటీవల పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు, ఆలయ నిర్మాణాలు చేపట్టి మరోసారి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా (మిగతా 2లో)

### మౌనమేల...!

# కోర్టు ఉత్తర్వులు తృణపాయం

- యధావిధిగా తరగతులు
- అయోమయంలో తల్లిదండ్రులు

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ పట్నంలోని కార్పొరేట్ పాఠశాలకు ఈ సంవత్సరానికిఅనుమతి లేదని జిల్లా అధికారులు స్పష్టంగా చెప్పినప్పటికీ యధావిధిగా తరగతుల నిర్వహిస్తున్నారు. చిన్న పాఠశాలలపై ఉక్కుపాదం మోపే అధికారులు, అనుమతి లేని కార్పొరేట్ పాఠశాలలో తరగతులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ విద్యా నిబంధ నలను నిర్లక్ష్యంగా పరిగణిస్తూ, కోర్టు ఆదేశాలను తృణపాయంగా, తరగతులను కొనసాగించడంపై యాజమాన్య అహంకార ధోరణికి అద్దం పడుతుంది. జిల్లా విద్యాశాఖ కార్యాలయం అనుమతులు నిరాకరించిన తరగతులు కొనసాగడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అను మతి లేనిచోట తరగతుల నిర్వహణ (మిగతా 2లో)



### రూరల్ నియోజకవర్గంలో 3500

# ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం

- రెండో విడతలో స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి
- నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- డిచ్ పల్లిలో రేషన్ కార్డులను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



# మోసపూరిత హామీలతో అధికారంలోకి

- బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2లో

**సూర్య,లింగంపేట్**



# నోటిఫికేషన్ కు ముందే మొదలైన పార్టీల సమరం

**(మొదటి పేజి తరువాయి)**

కృషి చేస్తూ, మరోవైపు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తూ నియోజకవర్గ మొత్తం కలియ తిరుగుతున్నాడు. మరోవైపు శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో చితికిల పడ్డ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ మళ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముక్కోణపు పోటీ నెలకొనేలా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం కనిపిస్తుంది. మొత్తానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లకు స్థానిక సంస్థల పోరు కాస్త ముగ్గురి మధ్య సమరంగా మారింది. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో వేచి చూడాలి

# మోసపూరిత హామీలతో అధికారంలోకి

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత మాటలు,హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత నాయకుడు మాజీ ఎంపీపీ ముదాం సాయిలును ఎప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ నాయకులు పోలీసోళ్లతోటి బట్టలు ఊడదీయించి అవమానపరిచారని ఇది క్షమించరాని విషయమన్నారు.ఇది ఒక్క సాయిలుకు జరిగిన అవమానం కాదని తెలంగాణ రాష్ట్ర దళిత, ఉద్యమ బిడ్డలందరికి జరిగిన అవవానమని భావించి కెసిఆర్ సైన్యం లింగంపేట్ కు తరలివచ్చి అంబేద్కర్ సాక్షిగా ముదాం సాయిలుకు జరిగిన అవమానం జరిగిన ప్రాంతంలోనే అతనికి శాలువ కప్పి సన్మానించామన్నారు.ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని ఈ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దె దింపుతామన్నారు. బోధించు సమీకరించు పోరాడు అనే అంబేద్కర్ చెప్పిన మాటల ప్రకారంగా మన నాయకుడు కెసిఆర్ ఒంటె పట్టించుకొని 14 సంవత్సరాల నిర్విర్య పోరాటం చేసి ఎత్తిన జెండ దించకుండా కొట్లాడితేనె బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ వచ్చిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేశామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని పేర్కొన్నారు.కెసిఆర్ 10 లక్షలు దళిత బంధిస్తే 12 లక్షలు ఇస్తానని,రైతు బందు ఎకరాకు పది వేలు ఇస్తే,15 వేలు ఇస్తానని, వృద్ధాప్య పింఛన్లు 2 వేలు ఇస్తే 4 వేలు ఇస్తానని, ఇల్లు కట్టుకుంటే మిగతా వారికి ఐదు లక్షలు దళితులకు,గిరిజనులకు ఆరు లక్షలు ఇస్తానని మోసం చేసింది ఈ సిగ్గులేని ప్రభుత్వం అన్నారు.రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రైతుబంధు అరకోరవేసి సంబరాలు చేసుకోమని ప్రజలకు చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.50 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సింది 12 వేల కోట్లు ఇచ్చామని చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకుల చేతిలో మోసపోని వారంటు లేరని గుర్తు చేశారు.కరోనా సమయంలో ప్రపంచం మొత్తం ఆగమైనప్పుడు ప్రభుత్వానికి రూపాయి ఆదాయం లేకున్నా రైతు బంధు,కల్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు,వృద్ధాప్య పెన్షన్లు,గురుకులాల్లో సన్న బియ్యం ఆగలేదని తెలిపారు.కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏ పథకాలు ఆగలేవని నడిపెటోడు దమ్మున్న మొగోడు అయితే సంపదా, ఆదాయం పుడుతది పేదల కందుతదన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని దళితుడు ఒక్కొక్క రూపాయి కూడా కట్టు కొని ఇల్లు కట్టుకుంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఇల్లు కూలగొట్టాడని మండిపడ్డాడు. స్థానిక ఎమ్మెల్యేను కలవాలంటే క్యూఆర్ కోడుతో కలవాలనడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే మీచేతుల్లోనే ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుల తలరాతలు రాసేది ప్రజలేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం దళిత నాయకుడు మాజీ ఎంపీపీ ముదాం సాయిలు ఇంట్లో భోజనం చేశారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,మాట్లాడారు ఎమ్మెల్సీ దేశ్ పతి శ్రీనివాస్ మాటలు,పాటలు బిఆర్ఎస్ నాయకుల్లో నూతన ఉత్తేజం తెచ్చాయి. అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో వర్షంలో కూడా జనం కేటీఆర్ మాటలను వినడానికి ఓపికతో ఉన్నారు.ఈ ఆత్మగౌరవ గర్జనలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దిన్, మాజీ ఎమ్మెల్యేలు సురేందర్, బాజిరెడ్డి గోవర్ధన్,గంప గోవర్ధన్,దేశ్ పాండే, జనార్ధన్ గౌడ్, దఫెదర్ రాజు,లింగంపేట్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,ఎల్లారెడ్డి మండల పట్టణ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఆదిముల సతీష్ గుప్తా,సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు,పటేల్ సాయిలు,డిసిసి డైరెక్టర్ కాసాల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేత

**(మొదటి పేజి తరువాయి)**

రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాలూర మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం గా కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ శశిభూషణ్ సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే జనార్ధన్, అల్లె రమేష్, ఖాజాపూర్ అశోక్ సాలూర,బోధన్ మండలాల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# మౌనమేల...! కోర్టు ఉత్తర్వులు తృణపాయం

**(మొదటి పేజి తరువాయి)**

చేయరాదన్న స్పష్టమైన సూచనలు ఉన్నా, శ్రీ చైతన్య సంస్థ వాటిని పట్టించుకోకుండా తరగతులను కొనసాగిస్తోంది.ఇది కోర్టుల గౌరవాన్ని తక్కువగా తీసుకోవడం మాత్రమే కాక,విద్యాశాఖఆదేశాలనుఉల్లంఘించినట్లే.

**- చిన్న పాఠశాలలపైఉక్కుపాదం...**

చిన్న విద్యా సంస్థలు గుర్తింపు లేవని మూసివేయబడుతున్న సమయంలో, అనుమతుల్లేకుండా పనిచేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై మాత్రం అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. అనుమతి లేకుండా పాఠశాల నిర్వహించినందుకు మొదటగా లక్ష రూపాయలు తర్వాత రోజుకి 10000, అని నోటీసులు జారీ చేసిన అధికారులు ఏమాత్రం వసూలు చేశారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. తరగతులు నిర్వహించడానికి అనుమతులు లేవన్నప్పటికి, తరగతులు నడిపిస్తున్న పాఠశాల పై అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. కార్పొరేట్ ఒత్తిళ్ళ, రాష్ట్రస్థాయి రాజకీయ అండదండలా అనే సందేహాలుతలెత్తుతున్నాయి.

**- విద్యార్థి సంఘాల నిశ్శబ్దం..**

విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయం ఈ విషయంపై విద్యార్థి సంఘాలు నామ మాత్రం గానే వ్యవహరిస్తున్నాయి.ప్రతీ చిన్న విషయానికైనా ఆందోళనలు చేస్తున్న విద్యార్థి సంఘాలు, ఈ విషయంపై స్పందించకపోవడం గమనార్హం.ఒకటీ రెండు విద్యార్థి సంఘాలు తూతూ మంత్రంగా ధర్నా చేసి ఇక ఆటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**- అయోమయంలో తల్లిదండ్రులు.**

పిల్లలు చదువుతున్న తరగతులకు ప్రభుత్వ అనుమతి ఉందా లేదా అన్న విషయం తెలియక తల్లిదండ్రులు ఆందోళనలో మునిగిపోతున్నారు.విద్యా శాఖ నుండి స్పష్టత లేకపోవడంతో, విద్యా వ్యవస్థపైనే నమ్మకం కోల్పోతున్నారు. కోర్టు విచారణ జరుగుతున్న సమయంలో పాఠశాల తరగతులను కొనసాగించడం చట్టపరంగా తప్పు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రూరల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, నిరుపేదల కలలను నెరవేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం పథకలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తోందని అన్నారు. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, రూరల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 16,116 మంజూరు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కెసిఆర్ మనుమడు ఎ బియ్యం తింటున్నాడో పేదలకు కూడా సన్న బియ్యం ఇస్తామని కెసిఆర్ చెప్పిన మాటలు అన్ని అబద్ధాలు అని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడ ఇవ్వలేదని విమర్శించారు. రూరల్ నిజామాబాద్ నియోజకవర్గంలో సుమారు 22 వేల ఇండ్లు అవసరం ఉన్నదని వాటన్నింటినీ కట్టించే బాధ్యత నాదని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. రెండో విడతలు ఇళ్లస్థలం లేనివారికి 75 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, కాంగ్రెస్ పార్టీదని అన్నారు, అదేవిధంగా ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42% రిజర్వేషన్ దేశానికి రోల్ మోడల్ గా అయిందని, సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల మొగ్గు చూపుతున్నారని, గత ప్రభుత్వం బీసీలకు 30% ఉంటే 27% తగ్గించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత బీసీ కులగన చేసి 42 శాతం రిజర్వ్ రిజర్వేషన్ ఇవ్వాలని శాసనసభలో బిల్లు పెట్టి చట్టబద్ధ కల్పించి, కేబినెట్ మీటింగ్లో ఆర్డినెన్స్ తేవడం జరిగిందని అన్నారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్,తహాసీల్దార్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పీసీసీ జనరల్ సెక్రటరీ నాగేష్ రెడ్డి పి సిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ తారాచంద్, ఎన్ డి సి సి వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్ సన్, వాసు బాబు కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, రెవిన్యూ అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ప్రయత్నంలో రెండు పాఠశాలలో అర్హత

**- వాసవి విద్యార్థి ప్రతిభ**

సూర్య- బాన్సువాడ.

క్రమశిక్షణ,ఉపాధ్యాయుల పనితీరు ఆ పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చింది. బాన్సువాడ పట్టణంలోని వాసవి హైస్కూల్ విద్యార్థులు చదువుతో పాటు, అన్ని రంగాల్లోనూ రాణిస్తూ ఔరా అనిపిస్తున్నారు. వాసవి హైస్కూల్లో విద్య నభ్యసిస్తున్న సాయి విగ్నేష్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో రాజస్థాన్లోని సైనిక్ స్కూల్, నిజాంసాగర్ నవోదయ పాఠశాలకు ఒకే ప్రయత్నంలో అర్హత సాధించాడు. చిన్న వయసులోనే పోటీ తత్వం అలవర్చుకుని ప్రశంసలు అందుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో శిక్షణ ఇవ్వడం వల్లే విద్యార్థి ప్రతిభ చాటుకోగలిగారు. ఈ పాఠశాల లోని పలువురు విద్యార్థులు జాతీయస్థాయి,రాష్ట్రస్థాయిలలో రాణిస్తున్నారు. కలెక్టర్, ప్రముఖులతోఅభినందనలు అందుకుంటూ అవార్డులుతీసుకుంటున్నారు.ఇటీవలపాఠశాల చెందిన నిఖిల్ గౌడ్ పదో తరగతి విద్యార్థి మాదకద్రవ్యాలు కలిగే అనర్థాల గురించి వ్యాసర చన పోటీల్లో డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ అశ్విన్ స్వాగన్ అభినందించి బహుమతి అందజేశారు. పాఠశాలకు చెందిన యండమూ రి తపస్వి అనే పదో తరగతి విద్యార్థి మానవ సంబంధాలపై ఆంగ్లంలో ఉపన్యాసం చేసి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి శ్రీ పాద వల్లభ సిమ్స్ ఓ లంపాడులో ప్రతిభ కనపరిచారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించి పాఠశాల పేరును మరింత పెంచారు. చదువు తో పాటు క్రమశిక్షణ. ప్రిన్సిపాల్ శ్వేత.. పాఠశాలలోని విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ తో ఉండేలా చర్యలు తీసుకుంటాం. సమయపాలన, వినయం, సమస్య-పరిష్కార నైపుణ్యాలను కనుగొనే విధంగా తర్ఫీదు ఇస్తాం. ఆలోచన విధానం గమనిస్తూ విద్యలో మెలుకవలు నేర్పించడం వలన పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అన్నారు.



## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

సూర్య -మోపాల్




నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డుల పంపిణికి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పక్రియ ను జూలై 25 నుంచి చేపట్టి ఆగస్టు 10వ తేది లోపు పూర్తిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆదేశించారు. జిల్లాలోని నియోజిక వర్గాల వారిగా కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టెందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతుంది. లబ్ది దారుల పేరుతో ముద్రించిన లేఖలు ఇప్పటికే జిల్లాకు అందాయి. వాటిని ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేయనున్నారు. నిజామాబాద్ అర్బన్ లో ఈ నెల 28న సోమవారం చేపట్టనున్న కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలని జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. ఇంకా మీ సేవల్లో దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా చేస్తూనే ఉన్నారు. పాత కార్డుల కుటుంభ సభ్యుల పేర్లు అదనంగా చేర్చేందుకు కూడ అధిక సంఖ్యలో తరలి వస్తు న్నారు. ప్రజాపాలన సదస్సులో తిరస్కరణకు గురైన వారు మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేస్తున్నారు. గత రెండు నెలల్లో మొత్తం 39 వేల దరఖాస్తులు అందాయి. వీటిల్లో కొత్త కార్డు కోరుతూ అందజేసినవి 11,852 ఉన్నాయి. ఇవి కాకుండా 84,232 మంది సభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చారు. జిల్లాలో ఓ వైపు కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతుంటే ఇంకోవైపు దరఖాస్థుల పరంపర కొనసాగుతుంది. జూన్ జులై నెలల్లో కొత్తగా రేషన్ కార్డులు అందినవారికి పేర్లు చేర్చిన లబ్ధిదారులకు సెప్టెంబర్ నెలలో బియ్యం కోట మంజూరు కానుంది.

## హెడ్ కానిస్టేబుల్ సన్మానించిన వ్యాపారవేత్త

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డి పోలీస్ అవుట్ పోస్టులో విధులు నిర్వర్తిస్తున్న టి. లక్ష్మణరావు, హెడ్ కానిస్టేబుల్ ని శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు అనాథలకు పేదవారికి మానవత్వంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారికి ఎంతోమందికి సేవ చేస్తున్నం దుకు ప్రముఖ వ్యాపారివేత మీనాక్షి షాప్ యజ మాని వెంకటేశ్వర్లు ఆయనకు సన్మానం చేసి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు మంచి చేసే పోలీస్ అధికారిని ప్రభుత్వాసుపత్రి అవుట్ పోస్ట్ యందు నియమించినందుకు జిల్లా ఎస్పీ కి వ్యాపారస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు కోసం కాలేజీ విద్యార్థులు ధర్నా

సూర్య రాజంపేట



విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని కోరుతూ కాలేజీ శుక్రవారం విద్యార్థులు రోడ్డెక్కారు. రాజంపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 60 విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గతంలో కామా రెడ్డి నుంచి రాజంపేట నడిచే బస్సు సర్వీస్ రద్దు చేయడంతో కళాశాలకు వెళ్లడానికి ఆలస్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## డ్రై డే ఫ్రైడే తో వ్యాధులు దూరం

**- వర్షంలో తడుస్తూ తడి, పొడి చెత్త పై అవగాహన**

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

సూర్య ఎల్లారెడ్డి



ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద రోజుల కార్యచరణలో భాగంగా 8, వార్డు 9 వార్డ్ 10 ,వార్డు లలో పెద్ద మజిద్ నుండి సతెల్లి బెస్ , స్థానిక పోలీస్ స్టేషన్,సోమర్ పేట్ బేస్, లలోని ప్రధాన కూడళ్ళలో డ్రై డే ఫ్రైడే తో వ్యాధులు దూరం చేసు కోవచ్చు అని మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు శుక్రవారం ఆయన వర్షం లో గొడుగు పట్టుకొని ఆరో గ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తో కలిసి ఆయా కాలనీ వాసులకు శుభ్రత పరిశుభ్రత గురించి, వివరించారు, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల ను తెలియజేశారు, ఫ్రైడే డ్రై డే లో భాగంగా పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధులు ఎలా అరికట్టవచ్చో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు మురికి నీరు ఉండకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు పెరుగుతాయి దాంతో జ్వరాలు వచ్చే సూచనలు ఉన్నాయని అన్నారు, విధులలో తిరుగుతూ తడి , పొడి చెత్త గురించి వార్డులలో ప్రజలకు తెలియచేశారు. శుక్రవారం 9,8,10 వార్డ్ లలో సందర్శించి అక్కడ కార్య క్రమంలో పాల్గొని అక్కడ సమస్యలు వుంటే తెలియ చెయ్యాలని సూచిం చారు. .. పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతని , సీజనల్ వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పించారు అందులో భాగంగా కొందరి ఇళ్లలోకి నీళ్ల తొట్టెలను పరిశీలించి లార్వా పెరుగుదలను గురించి అవగా హన కార్యక్రమం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారుల తో పాటు , ఏఎన్ఎం లు, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు ,వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య గోత్ర నామార్చన

సూర్య రాజంపేట



శ్రావణమాసం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు సామూహిక నిత్య గోత్ర నామార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది . 251/- చెల్లించి రసీదు తీసుకున్న సుమారు 120 కుటుంబ సభ్యుల పేర్ల మీద గోత్రనామార్చన నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రామచంద్రం జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ ఆలయ అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు Rs 251/-లు చెల్లించి ఇట్టి నిత్య గోత్రనామార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ కమలాకర్ రెడ్డి ఈవో ప్రభురాంచంద్రం తెలిపారు.

## ఆత్మ గౌరవ గర్జనకు భారీగా తరలిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు..!

సూర్య ఎల్లారెడ్డి



లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవ గర్జన కార్యక్రమానికి ఎల్లారెడ్డి మండలం నుండి బారాస నేతలు భారీగా తరలి వెళ్లారు శుక్రవారం ఉదయం స్థానిక మాజీ శాసనసభ్యులు జజాల సురేందర్ ఫామ్ హౌస్ నుండి వందలాది మంది బారాస నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు సమావేశం కు తరలుతున్న పలు వాహనాలకు అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా భారీ ర్యాలీగా తరలివచ్చి లింగంపేట లోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశానికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్త, సొసైటీ అధ్యక్షులు కాసాల శ్రీనివాస్ రెడ్డి, ఏగుల నర్సింలు పటేల్ సాయిలు, అరవింద్ గౌడ్, తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కార్యకర్తలు భారీగా తరలినారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**

సూర్య- బిక్కనూర్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి, జంగంపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి, మల్లుపల్లి, ఇసన్నపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాలపాటు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో ప్రజలందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమతాలకతీతంగా, పార్టీలకతీతంగా రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైండ్ల సుదర్శన్, గాల్ రెడ్డి, గుడిసె రాములు,నరసింహులు యాదవ్, లింగాల కిష్టా గౌడ్, నరసింహారెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## బోధన్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**- ముఖ్యమంత్రి పర్యటనకు సన్నాహాలు**

సూర్య బోధన్



బోధన్ మండలంలో ఎమ్మెల్యే పోద్దుటూరి సుదర్శన్ రెడ్డి శుక్రవారం బోధన్ లయన్స్ ఐ హాస్పిటల్లో మండలంలోని పలు గ్రామాల నిరుపేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో నాలుగు నుండి ఐదు రోజుల్లో బోధన్ నియోజకవర్గానికి రానున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో సుమారు 1000 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆయన వెల్లడిరచారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, బోధన్ సబ్-కలెక్టర్, సాలూర తహసిల్దార్తో పాటు పలువు రు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు, నాయకులు పేర్కొన్నారు.

# బాధితునికి చెక్కు అందజేత

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రానికి చెందిన పుప్పాల శివకుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం 22 వేల చెక్కును అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు చెక్కును బాధితునికి అందజేసినట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గిర్మాజి గోపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా మరోవైపు ఆర్థికంగా ప్రజలను ఆదుకొని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. ఇదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాధిత



కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థికంగా సహాయం చేసి, పేద కుటుంబాలకు బాసటగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సహాయ కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి సలహాలు, సూచనలు, అందించాలన్నారు. వాటిని స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. కానీ ప్రభుత్వాన్ని నింది చడమే పనిగా పెట్టుకోవడం లాంటి ఆరోపణలు ఇప్పటికైనా మానుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, మాజీ విడిసి అధ్యక్షులు జక్కం అశోక్, గిర్మాజీ గంగాధర్, మహిపాల్, విక్రమ్ గౌడ్, అంజాద్, నరేష్, శ్రీధర్, బాబు, నజీర్, సతీష్, సురేష్, భూపతి, సుదాం, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "ఫ్రైడే డ్రై డే" నిర్వహించబడింది. మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మి, హెల్త్ సూపెర్వైసర్ మహమ్మద్ మంజూర్ ప్రజలకు వర్షాకాల వ్యాధులు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో, పంచాయత్ సెక్రటరీ అశోక్, అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి, చందబీబి పాల్గొన్నారు.

## పిట్లం జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ నోడల్ అధికారి

**సూర్య పిట్లం**



విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కామారెడ్డి జిల్లా ఇంట ర్ నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థులకు సూచించారు. శుక్రవారం అయినా పిట్లంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల నూతన ప్రిన్సి పల్గా బాధ్యతలు చేపట్టిన విజయ్ శేఖర్ను షేక్ సలాం అభినందించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశారు.

## జర్నలిస్ట్ కాలనీని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని పలు వార్డులను బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పరిశీలించారు. మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ఆచన్ పల్లి పెగడపల్లి రోడ్డులో గల జర్నలిస్ట్ కాలనీ సందర్శించి కాలనీలోని రోడ్లు డ్రైనేజీలను పరిశీలించారు. కాలనీలోని సమ స్యలను కాలనీవాసులు సాయిలు, గోపి, హైమద్ కమిషనర్కు వివరించారు. కాలనీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరించేం దుకు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు.

## ఆయిల్ ఫామ్ గెలల కోత, సేకరణ ప్రారంభోత్సవ కార్యక్రమం

**సూర్య రెంజల్**



రైతుల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం ఆయిల్ ఫామ్ పంట లను పండించుకు నేందుకు మొగ్గ చూపాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామం లో గల రైతు నావత్ సురేష్ ఆరెకరాలు వేసినటువంటి ఆయిల్ ఫామ్ గెలల కోత మరియు సేకరణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ నూనె వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని,వంటనూనెగా, బేకరీ ఫుడ్స్ ఐటమ్స్ లలో మరి యు కాస్మెటిక్స్ ఐటమ్స్ తయారీ వస్తువులలో ఆయిల్ పామ్ నూనె ను ఉపయోగించడం జరుగుతుందన్నారు.కనీసం ఎకరానికి 8 నుంచి 12 టన్నుల వరకు దిగు బడిని పొందవచ్చును. ఎకరానికి 2,00,000 వరకు ఆదాయం పొందవచ్చును. NMEO - OP స్కీం కింద మొక్కల మీద 90% సబ్సిడీ మరియు 80 నుండి 100% వరకు సబ్సిడీగా ప్రభుత్వం రైతులకు అందిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వహిద్, కంపెనీ అధికా రులు డీజీఎం మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, జిల్లా మేనేజర్ నవీన్ మరియు కంపెనీ సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**సూర్య- బాన్సువాడ రూరల్**



మాలల ఆత్మీయ సమ్మేళనం బాన్సువాడ పట్టణం లో గల మీనా గార్డెన్లో ఈనెల 27 ఆదివారం నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ విజ్ఞప్తి చేశారు.మాలల రిజర్వేషన్ల కోసం, మాలల హక్కుల కోసం పోరాటం చేస్తుందని కావున మాలలందరు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రెంజర్ల రాజేష్, దిగంబర్ కాంబ్లె, లింగ స్వామి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ తదితరులు విచ్చేస్తున్నట్లు తెలిపారు. మాలలందరూ సకాలంలో ఉదయం 10 గంటలకు మీనా గార్డెన్ కు చేరుకొని కార్యక్రమంను విజయవంతం చేయాలనీ అన్నారు

## రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాంలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

**సూర్య ఇందూర్**



డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో రాంపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండడానికి గోదాములను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎన్ డి సి సి చైర్మన్ రమేష్ రెడ్డి, ఎన్ డి సి సి వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్, రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్,పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, డిచ్ పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, వాసు బాబు ధర్మ గౌడ్, శ్యామ్ సన్, ఎన్ డి సి సి అధికారులు, రాంపూర్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య రెంజల్**



ప్రార్థన మందిరాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కోవాలని ఎస్సై చంద్రమో హన్ సూచించారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామం లో గల ప్రార్థన మందిరం వద్ద కమిటీ సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ప్రార్థన మంది రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కమిటీ సభ్యులతో మా ట్లాడడంతో వారు స్పందించి, వారంలోపు కెమెరా లను ఏర్పాటు చేసుకుం టామని ఎస్ఐకి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఉన్నారు.

## గ్రామదేవతలకు గంగ జలంతో అభిషేకాలు

**సూర్య రెంజల్**



వర్షాలు కురవాలని గ్రామదేవతలకు గంగ జలంతో అభిషేకాలను చేపట్టారు. శుక్రవారం మండలంలోని కళ్యాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకాలను చేపట్టారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని దేవత మూర్తులకు గోదావరి నది నుండి గంగాజలం తీసుకువచ్చి గ్రామంలోని ప్రతి దేవత మూర్తికి అభిషేకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మోహన్, సెక్రటరీ శంకర్, కోశాధికారి బాలయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ గౌరవ గర్జనకు తరలిన మండల బిఆర్ఎస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



జిల్లాలోని లింగంపేట్ మం డల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ గౌరవ గర్జనకు పార్టీ ఇన్చార్జి మండ ల అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మొదటగా జిల్లా కేంద్ర శివారులోని నరసన్న పల్లి గ్రామ శివారులో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తో కలసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేటీఆర్ తో పాటు మండల పార్టీ నాయకులు లింగం పేట్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడి సె యాదగిరి, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, ఎస్కే సుల్తానా, సరస్వతి ప్రభాకర్, తాటికొండ బాబు మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## పరిసర ప్రాంతాల శుభ్రత తోటి అనారోగ్య సమస్యలు దూరం

**సూర్య- బిక్కనూర్**



పరిసర ప్రాంతాల శుభ్రత తోటి అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని మండల వైద్యాధికారి హేమీ మా చెప్పారు. శుక్రవారం ఫ్రైడే- డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పరిసర ప్రాంతాలలో నిలువ ఉన్న అపరిశుభ్రత నీటిని తొలగింప చేశారు. పరిసర ప్రాంతాలలో నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెంది ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని వ్యాధుల వ్యాప్తిని నిరోధించాలని, ఆరోగ్య సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు సతీష్, హేమలత, స్వరూప అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ ఇద్దరికీ నాలుగు రోజు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

మండలంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఇద్దరికీ నాలుగు రోజులు జైలు శిక్ష పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని బోర్గం గ్రామ శివారులో తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో బోర్గం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. రెండవ తరగతి జడ్జి శేష తల్ప సాయి, ఇద్దరికీ నాలుగు రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల రైతులకు ఊతం

## - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో కూరగాయల ధరలు ఆకాశాన్ని ఆకాశానంటూ ఉండడంతో వినియోగదారుల ఆర్థిక అంచనాలు తారుమారవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే వానాకాలం యాసంగి రెండు సీజన్లలో కలిపి ఏడాదికి 550 ఎకరాల్లో నారును ఉచితంగా అందించాలని అధికారులు నిర్ణయించారు.జిల్లాలో ప్రస్తుత సీజన్లో 300 ఎకరాల్లో కూరగాయలను పండిస్తున్నారు. ఈ సాగును విస్తరించేందుకు మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (MIDH)పథకం కింద 2025- 2026 సంవత్సరానికి గాను హైబ్రిడ్ కూరగాయలనారు ఉచితంగా ఇవ్వనున్నారు. జిల్లాలో మిర్చి టమాట వంకాయ సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు రాయితీపై నారు అందించనున్నారు.టమాట వంకాయ ఎకరానికి 8000 మొక్కలు అవసరం కాక మిర్చి వాటికి 6500 మొక్కలు రాయితీ రూపం లో అందిస్తూ ఉన్నారు. జీడిమెట్ల సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ నర్సరీలో పెంచుతునారు . నెలరోజుల తర్వాత రైతులు తామే స్వయంగా జీడిమెట్ల వెళ్లి నారు ను తీసుకోవాలి.రైతులు నారు తెచ్చుకొని పొలం లో నాటుకున్న తర్వాత ఉద్యానవన అధికారి తనిఖీ చేయడం జరుగుతుంది.



నెల ముందే దరఖాస్తు చేసుకోవాలి ఉచిత నారు రాయితీ పై రైతులకు అవగాహన కల్పిస్తున తరుణం లో ఇపట్టి వరకు 31 ఎకరాలకు ఇండెంట్ పెట్టడం జరిగింది. సాగు చేసే నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలి మొత్తంగా ఈ సీజన్లో 200 ఎకరాలకు సరఫరా చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు 31 ఎకరాలకు సంబంధించి 17 మంది రైతులే అర్జీ పెట్టారు. కావున రైతులు ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం ఉల్లి పంటకు సైతం జిల్లాలో రాయితీ న ఇవ్వడం జరుగుతుంది.ఎకరానికి 8000 చొప్పున ఉల్లి వేసిన రైతులకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి వానకాలం లో వేసిన రైతులు, యాసంగి లో వేసుకునే రైతులు కూడా ముందుగా మీ ఉద్యాన అధికారి దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలి.కూరగాయల పందిరి కి కూడా రాయితీ.

.జిల్లా లో తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులకు కూడా ఉద్యాన శాఖ ద్వారా పందిరి కి రాయితీ ఉంది. ఒక్క యూనిట్ ఆరెకరం కాగా 50,000 వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. జిల్లా కు 50 యూనిట్ టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 10 యూనిట్లు కు రైతులు దరఖాస్తు చేసుకున్నారు.మల్చింగ్ సాగు కు కూడా రాయితీ ఎకరానికి 8000 చొప్పున ఒక రైతుకి గరిష్టంగా రెండు ఎకరాల వరకు రాయితీ అందించడం జరుగుతుంది. మల్చింగ్ వేసిన రైతుల పొలం ను ఉద్యాన వన అధికారి తనికి చేసినపుడు ఆధార్ కార్డు పట్టపాస్ బుక్ బ్యాంకు అకౌంట్ తో పాటు మల్చింగ్ కొన్న GST బిల్లును ఇవ్వాలి. 300 ఎకరాలు టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 120 ఎకరాలు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా కల్పిస్తున్న రైతులను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతికోరారు. కూరగాయలు ఉల్లినారును,మల్చింగ్ ,పందిరి సాగు పైన రాయితీ లను అందించనుంది.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు ముందు దరఖాస్తు చేసుకోవాలి పూర్తి వివరాలకు 8977714030, 8977714029 నెంబర్లలో సంప్రదించాలని ఉద్యాన ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి కోరారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున విద్యార్థులు రోడ్డెక్కారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు కొత్త బస్టాండ్ నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ఒకవైపు రహదారిని దిగ్బంధించి బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సుమారు 20 నిమిషాల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడు తూ.. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్?మెంట్?, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,300 కోట్ల ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్యం వహించడంతో బకాయిలు పెరిగిపోయాయని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, నిధులు విడుదల చేస్తామని చెప్పినా ఇప్పటికీ దానిపై మాట్లాడడం లేదన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు నిలిచిపోవడంతో విద్యార్థులకు కళాశాల ల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు వెనుకంజ వేస్తున్నాయన్నారు. ఫలితంగా ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు పైస్థాయికి వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇకనైనా పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులందరితో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పదివేల ఆర్థిక సాయం అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని టీకాయి అద్విక కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే పాప ఆరోగ్యం బాగుపడాలంటే 10 లక్షల రూపా యలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించడంతో వారి తల్లిదండ్రు లు ఆవేదన చెందుతూ ఎవరైనా తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందిం చాలని కోరారు. ఇది తెలుసుకున్న వేల్పూర్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేష న్ తరపున బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాలిక తండ్రి టీకాయి బాలేష్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. కావున ఎవరైనా తమకు తోచినంత సహాయం అందించి పాపప్రాణాలు కాపాడాల్సిందిగా వేడుకున్నారు.

## దళిత మహిళకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

### - దళిత సంఘాల డిమాండ్

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రానికి చెందిన దళిత మహిళకు అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకుడు నర్ర సాయిలు అనే వ్యక్తి 15 సంవత్సరాల క్రితం ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుని రోడ్డున పడేసాడని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నల్లాజేరు జ్యోతి అనే వివాహిత ను ప్రేమ పేరుతో బీర్కూర్ గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే వ్యక్తి పెళ్లి చేసుకొని ఒక బిడ్డను కన్నా తరువాత వేరే ఒకరి తో అక్రమ సంబంధం పెట్టుకొని నాకు నా బిడ్డకు తీరని అన్యాయం చేస్తున్నాడని గతం లో పెద్దమనుషుల, కుల సంఘాల ఆధ్వర్యములో పంచాయతీ పెట్టిన తీరు మార్చుకోవడం లేదని పెళ్లి చేసుకునే సమయంలో రెండు ఎకరాల పొలం ఐదు తులాల బంగారము ఇస్తానని మాట ఇచ్చి ప్రేమ వలపులోకి దించి మోసం చేశాడని అతని నుండి మాకు ప్రాణ ఉందని ఆమె తెలిపారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆమె తెలియజేశారు. ఇది తెలిసి మాల మహానాడు ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్ & బి గెస్ట్ హౌస్ లో మహానాడు సంఘం అధ్యక్షులు మల్లూరు సాయిలు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మా దళిత సంఘానికి చెందినటువంటి అమ్మాయికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని బాధిత మహిళకు న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఆయన వెంట అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు నక్క విజయ్, మాల సంఘం అధ్యక్షుడు గున్న సాయిలు, బాధిత మహిళ జ్యోతి, ఆమె కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గంగమ్మ వాగు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలోని గంగమ్మ వాగు పై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పనులను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ శుక్రవారం రోజున పరిశీలించారు. రామారెడ్డి గ్రామం సమీపంలోని ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 3 కోట్లు వ్యయం. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ప్రజలకు బ్రిడ్జ్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ మోహన్, డీఈఈ వినోద్ కుమార్ ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి గా జె. దీప

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట మండల ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి గా జె. దీప శుక్రవారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట మండలంలో గతంలో ఆయుర్వేదిక్ వైద్యశాల ఉండి వైద్యుడు లేకపోవడంతో మండల ప్రజలు ఆయుర్వేదిక వైద్య సేవలు అందక చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఆయుర్వేదిక్ వైద్యశాలకు వైద్యున్ని నియమించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులకు పలుమార్లు విన్నవించారు. దీంతో ప్రభుత్వం స్పందించి నాగిరెడ్డిపేట మండలానికి నూతన ఆయుర్వేదిక్ వైద్యాధికారిగా జె. దీపను నియమించినట్లు ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం ఆమె పదవి బాధ్యతలు స్వీకరించినట్లు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి జె. దీప మాట్లాడుతూ మండల ప్రజలందరూ రోగులకు కావలసిన ఆయుర్వేదిక్ మందులన్నింటిలని అందుబాటులో ఉంచుతామన్నారు. మండల ప్రజలందరూ ఆయుర్వేదిక్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని బైరాపూర్ విఠలేశ్వర మందిరం లో మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ శుక్రవారం రోజు ఏర్పాటు చేసాడు. మహా పాదయాత్రగా జుక్కల్ మండలం లోగాన్ గ్రామానికి చెందిన 100 మంది భక్తులు పాండురంగని దర్శనార్థం ఆలయానికి రావడంతో వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నారగౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,సాయికుమార్, భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరిశెట్టి అశోక్,వాహబ్,సుప్పాల రాజు,కౌడ రవి,రియాజ్, ఏదుల్,మేరజ్ కొలగరి రాజు,సిద్దు,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నింటికేల్లా రక్తదానం గొప్పది

**సూర్య ఇందూర్**



తోటి మనుషుల ప్రాణాలు కాపాడడానికి దోహదపడేది , అన్నింటికేల్లా రక్తదానం గొప్పదని పలువురు కొనియాడారు . నిజామాబాదు నగరంలోని గాయత్రి నగర్ లో ఉన్న అఖిలేష్ అనే అబ్బాయికి డెంగ్యూ వ్యాధి సోకడంతో శరీరంలోని రక్త కణాలు 15000 మాత్రమే ఉందని డాక్టర్ తెలియజేశారు . అత్యవసరంగా రెండు డిబిఆర్ అనే రక్తకణాలు శరీరంలో ఎక్కించడం వల్ల ప్రాణాపాయం ఉండ దని డాక్టర్ సూచించారు . దీంతో నిజామాబాదు పట్టణానికి చెందిన జర్నలిస్టులు ప్రాణదాతలుగా ముందుకు వచ్చారు . ఐ న్యూస్ రిపోర్టర్ రవితేజ రెడ్డి, మహా న్యూస్ ఛానల్ కెమెరామెన్ గణేష్ లు రక్తదానం చేసి ఆ బాలుణ్ణి ప్రాణాపాయం నుండి కాపాడటంలో ప్రాణదాతలు నిలిచిన ఒదుకు వారికి పలువురు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి అభినందించారు.

# రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్

## - ఆగస్టు 14వ తేదీ వరకు భూభారతి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు మరియు సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ఆగస్టు 14వ తేదీలోగా పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. అలాగే లావుని భూముల సమస్యల వివరాలను 28వ తేదీ లోపు తాసిల్దార్ల నుండి సేకరించి కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని రకాల దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలని, భూభారతి రెవెన్యూ సంస్థ ద్వారా



స్వీకరించిన అన్ని దరఖాస్తులను భూభారతి పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని తెలిపారు. పిఓటి మరియు లావుని పట్టా దరఖాస్తుదారులు అర్హులా కాదా అనే విషయాన్ని విచారణ చేయవలసిందిగా ఆదేశించారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం 36817 దరఖాస్తులను స్వీకరించగా వాటిలో 36703 దరఖాస్తులను ఇప్పటివరకు ఆన్లైన్ చేయడం జరిగిందని, 19759 దరఖాస్తులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, 9753 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని మిగతా వాటిని కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి, ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి , జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరింటిండెంట్లు, హెచ్ హెచ్ పిలు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఐటిఐ ఫేజ్ 2 అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

## - ఐటిఐ ప్రిన్సిపల్ జి. కనకయ్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పనా మరియు శిక్షణ శాఖ ఐటిఐ ఎటిసి 2025- 26 అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెంటర్లలో ఒక్క నిమిషం అడ్మిషన్లు పొందిన విద్యార్థులు అదనాతనమైన కోర్సులు శిక్షణ పొందడానికి 2025 26 విద్యా సంవత్సరానికి గాను రెండవ దశ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ ఆఖరి తేదీ ఈ నెల 22 నుండి 31 తేదీ వరకు జరుగుతాయని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఏటీసీ తాడ్వాయి ప్రిన్సిపల్ జి కనకయ్య తెలిపారు. 14 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు ఈ అడ్మిషన్లకు అర్హులని వయస్సు పరిమితులు లేవని నోటిఫికేషన్ లో వివిధ కోర్సుల విద్యార్థతలకు ఇంటర్నెట్లో చూడాలని సూచించారు. ఐ టి ఐ ఏ టి సి లలో సీట్లకి కొత్త అభ్యర్థుల పైన తెలిపిన వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకుని ఈ కోర్సులలో ప్రాతిపదికన వేపాప్షన్స్ పెట్టి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు వెబ్ ఆప్షన్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఎటిసి తడవాయిలో దాదాపు 6 అధునాతనమైన ట్రేడ్స్ ఉన్నాయన్నారు. ఈ కోర్సులలో వివరాలు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ఇండస్ట్రియల్ రోబోటిక్ మరియు డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్ ఆర్టీసీఎం యూజింగ్ అడ్వాన్స్ టూల్ బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్



వెరిఫైయర్ అడ్వాన్స్ సిఎంసి మెషిన్ టెక్నీషియన్స్ మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కోర్సులలో దాదాపు 172 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఎస్ఎస్సి మెమో ప్రకారం పేరు పుట్టిన తేదీ ఆధార్ కార్డులలో ఉండేలా చూసుకుని దరఖాస్తును సమర్పించాలని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు ఐటిఐ ఎటిసి తడవాయి కార్యాలయము అధికారులను సంప్రది ంచాలని తెలిపారు. ఇంకేమైనా సమాచారం కొరకు 97052 55 551 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు తుప్పాటి లావణ్య. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి లోపరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా ఎంపీడీవోను పంచాయతీ సెక్రెటరీ నీ ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీరితోపాటు హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి ,డి ఇఇ సుభాష్, ఏఈ సుచిత్ర లను ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించి తొందరగా పూర్తి చేయగలరని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ హౌసింగ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి

## - ఎంపీ ఓ కు వినతి పత్రం అందజేత



**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మాకు పెండింగ్ లో వేతనాలు చెల్లించాలని మండల పంచాయతీ ఆఫీసర్ సాయిలు కు ఆపరేటర్లు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటివరకు బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని కోరారు. వారు ఈ సందర్భంగా పత్రిక ముఖంగా వారి వేదనను తెలియజేస్తూ వేతనమును రూ. 22,750/-గా కొనసాగించి ఏప్రిల్,మే, జూన్ 25 వరకు పెండింగ్ లో ఉన్నవేతనాలతో పాటు నవంబర్ 2024 నుండి ప్రతి నెల రూ. 3,250/- తక్కువగా వచ్చిన ఏరియర్స్ బాకాయిలు కూడా చెల్లించాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఉద్యోగుల మాదరిగా కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాలలో నేరుగా అమౌంట్ జమ చేసే విధంగా కంప్యూటర్ ఆపరేటర్స్ కు 'గ్రేస్ ఛానల్' ద్వారా నెలసరి వేతనం రూ. 22,750/- చెల్లింపు జరిగేలా ఉద్యోగ భద్రత కల్పించుటకు తగు ఆదేశాలు జారీ చేయలని మండల పంచాయతీ అధికారి సాయిలు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ సురేష్, ఉపాధ్యక్షులు నర్సయ్య, గంగా కిషోర్, విద్యా సాగర్, ఉన్నారు.

# కేటీఆర్ కు కామారెడ్డి లో ఘన స్వాగతం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా లింగంపేటలో తలపెట్టిన బిఆర్ఎస్ ఆత్మగౌరవ సభ లో పాల్గొనడానికి వెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కామారెడ్డి మండలం నరసన్న పల్లి బైపాస్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం రోజున ఘన స్వాగతం పలికారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. కారులో నుంచి నాయకులు కార్యకర్తలకు కేటీఆర్ అభిమానం చేశారు. అక్కడి నుండి నేరుగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఆగిన కేటీఆర్ పలువురు టిఆర్ఎస్ నాయకులతో కలిశారు. అనంతరం భారీ కాన్వాయ్ తో లింగంపేట్ మండలానికి బయలుదేరి వెళ్లారు. లింగంపేట్ మండలానికి తరలిన జిల్లా నాయకులు కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కామారెడ్డి శివారులో నరసన్న పల్లి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికిన అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం భారీ కాన్వాయ్ తో లింగంపేట మండలానికి ఆత్మగౌరవ సభలో పాల్గొనేందుకు వెళ్తున్న కేటీఆర్ తో జిల్లా నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముజీబుద్దీన్ తో పాటు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి, జంగంపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి, మల్లుపల్లి, ఇసన్నపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాలపాటు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో ప్రజలందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమతాలకతీతంగా, పార్టీలకతీతంగా రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైండ్ల సుదర్శన్, గాల్ రెడ్డి, గుడిసె రాములు,నరసింహులు యాదవ్, లింగాల కిష్టా గౌడ్, నరసింహారెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# పీసీసీ అధ్యక్షుడు - ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాలు

**సూర్య -మోపాల్**




తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిస్కారిచాలని పీడిఎస్ యూ, అధ్యక్ష, కార్యదర్శులు, గౌతమ్ మార్, రాజేశ్వర్, డిమాండ్ చేశారు. ఈ మేరకు పీడీఎస్ యూ, ఏఐఎఫ్డీఎస్,ఆధ్వర్యంలో కేంద్రంలోని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇంటిని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందన్నారు. మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలలు డేంజర్ జోన్ లో ఉన్నాయని పేర్కొన్నారు. నాలుగేండ్లుగా ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్, బెస్ట్ అవైలబుల్, స్కూల్ స్కీమ్, బకాయిలు పేరుకుపోయయాన్నారు. నూతన జాతీయ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యార్థి సంఘాల నాయకులు కార్తీక్, ప్రిన్స్, ఏఐఎఫడీఎస్, నాయకులు రాజశేఖర్,పీడీఎస్ యూ, నాయకులు మనోజ్, సాయినాథ్, రాహూల్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆశీశ్ సంఘ్వాన్ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి రామారెడ్డి ఆసుపత్రిలో ఉన్నటువంటి సేవల గురించి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ ఆకస్మిక



తనిఖీలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ కలెక్టర్ వెంట ఉన్నారు.మరియు జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా కలెక్టర్ గారి వెంట పాల్గొన్నారు.రెండు రోజుల క్రితం దేమే కలాన్ లో ప్రబలిన అతిసార వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది తగిన ముందుగా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంఘ్వన్ సూచించారు.. విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ సరిగ్గా అందుబాటులో ఉండడం లేదని కొందరు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నందున షోకాజ్ నోటీస్ జారీ చేయమని కలెక్టర్ ఆదేశించినారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఇతర రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



లింగంపేటలో శుక్రవారం నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. సభ ముగించిన అనంతరం నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి విందు ఏర్పాటు చేయడంతో కేటీఆర్ నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రతాప్ రెడ్డి ఇంటికి చేరుకొని ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

## మహిళలకు ,పిల్లలకు అండగా భరోసా కేంద్రం

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందులో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కార్యాలయం యందు భరోసా కేంద్రంలో నమోదైన పోక్సో మరియు రేప్ కేసులలో ఏడు మంది బాధిత పిల్లలకు మరియు మహిళలకు భరోసా కేంద్రంతరపున చెక్కులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు మనో-ధైర్యం, న్యాయం అందించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి.భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు.బాధిత మహిళలకు మరియు పిల్లలకు సహాయం మెరుగైన సేవలు అందిస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. బాధిత మహిళలకు మరియు పిల్లలకు ఆర్థిక సాయం కోసం భరోసా కేంద్రం తరపున చెక్కులు అందజేయడం ద్వారా వారి పునర్వాసానికి మనదైన తోడ్పాటు అందించిన ందుకు సంతృప్తిగా ఉంది. ప్రతీ మహిళాలు, పిల్లలు భద్రతగా, గౌరవంగా జీవించాలన్నదే మా అభిలాష భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధి-తుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం అని తెలియజేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ డయాణ గీతిక మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పుష్పావతి మరియు మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్లు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన శ్రీనివాస్ యాదవ్

**సూర్య - నసురుల్లా బాద్.**



బాన్సువాడ నియోజకవర్గం, నసురుల్లబాద్ మండలంలోని దుర్కీ గ్రామంలో దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను సహకార సంఘం అధ్యక్షుడు దివిటీ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ రహిత నీరు త్రాగడం వల్ల రోగాలు దరిచేరవని, గ్రామ ప్రజలకు శుద్ధమైన నీరు అందించాలనే ఉద్దేశంతో ముందడుగు వేసి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మంచినీటి ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి కిషోర్ యాదవ్, ఎంపిటిసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏండ్లు తరబడి ఒకే చోట పని

**- సమగ్ర శిక్ష ఉద్యోగులకు సాధారణ బదిలీలు చెయ్యండి**

**- సమగ్ర శిక్ష ఉద్యోగులకు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణజి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణా రాష్ట్రలో సమగ్రశిక్ష లో పని చేస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇటీవల ప్రభుత్వం కల్పించిన ముచ్యూవల్ మరియు పౌస్ బదిలీలో ఉద్యోగులకు పెద్దగా ఉపయోగం లేదని ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీ లో ప్రకారం సాధారణ బదిలీలు చెయ్యాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ప్రభుత్వంని కోరినారు. జిల్లా స్థాయిలో, కేజీబీవీ, యూ.ఆర్.ఎస్, మండల స్థాయిలో పని చేసే ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, ఐఈఆర్పీ క్లస్టర్ రిసార్స్ పర్సన్స్, మరియు పాఠశాల స్థాయి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ పదిహేను సంవత్సరాలనుండి నుండి ఒకే చోట పని చేస్తున్నారు. ఉద్యోగులకు పెళ్లిళ్లు అయి ప్రస్తుత అత్తగారి ఇంటి నుండి ప్రయాణం చెయ్యడం, కొందరు భార్య ఒక చోట భర్త ఒకచోట వుంటూ విధులు నిర్వహించనికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఉద్యోగం లో చేరిన నుండి అదే చోట పని చేస్తే కొత్తగా ఉద్యోగాలు వచ్చిన వారికి అనుకూలమైన చోట ఉద్యోగాలు వస్తున్నాయి.దీని ద్వారా ముందుగా ఉద్యోగంలో చేరిన వారికి తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు.ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపడితే రాష్ట్రలో పని చేస్తున్ దాదాపు పది వెయ్యిల ఉద్యోగులకు లాభం చేకూరుంది అన్నారు.

## జ్యోతికి న్యాయం చేయాలి

**- దళిత సంఘాల డిమాండ్**

**సూర్య, బాన్సువాడ రూరల్**



బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతి అనే మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నర్ర సాయిలు వివా హం చేసుకొని మోసం చేశాడని, ఆమెకి న్యాయం చేయాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథిగ్రహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బి సి కులానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని ఒక్క బాబుకి జన్మనిచ్చి రోడ్డుపై పడేశాడని ఆరోపించారు. జ్యోతికి న్యాయం జరిగేవరకు ఊరుకునేది లేదని దళిత సంఘాల పేర్కొన్నా యి. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం బాన్స్వాడ డివిజన్ అధ్యక్షులు మల్లూరి సాయిలు మాట్లాడుతూ జ్యోతి కి న్యాయం జరిగే వరకు దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేయడానికి వెనుకాడబోమని అన్నారు . జ్యోతి భర్త నర్ర సాయిలు న్యాయం చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో MRPS జిల్లా అధ్యక్షు లు రుశేగాం భూమన్న, MRPS జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కిష్టాపురం సురేష్, అంబేద్కర్ సంఘం బాన్స్వాడ పట్టణ అధ్యక్షులు నక్క విజయ్, మాల సంఘం అధ్యక్షులు గున్న సాయిలు, జ్యోతి కుటుంబ సభ్యులు శివ కుమార్, బాలయ్య, గంగామణి లు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళను మానసిక వికలాంగుల హెూమ్ లో చేర్పించిన పోలీసులు

**నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఒక మహిళలను నిజాం సార్ పోలీసులు హైదరాబాదులోని షామీర్ పేటలో గల మానసిక వికలాంగుల హెూమ్ లో శుక్రవారం చేర్పించారు. నిజాంసాగర్ లో నెల రోజులకు పైగా రోడ్లపై తిరుగుతూ ఉన్న ఒంటరి మహిళలను కొన్ని రోజులుగా గమనించిన నిజాంసాగర్ ఎస్సై శివకుమార్, పోలీస్ కానిస్టేబుళ్లు ,ఆమె యొక్క భద్రత దృష్ట్యా ఆ మహిళ గురించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కామారెడ్డి వారిని సంప్రదించి, వారి సహకారం తో, తేదీ 25:07:2025 నాడు మతిస్థిమితం లేని ఆ ఒంటరి మహిళను హైదరాబాద్ లోని మానసిక వికలాంగుల హెూమ్ శామీరుపేట నందు చేర్పించినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## జేపీ కాలనీ దుర్గామాత కమ్యూనిటీ హాల్ భూమి పూజ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్మండల కేంద్రం లోని జేపీ కాలనీ దుర్గామాత ఆధ్వర్యం లో శుక్రవారం నాడు కమ్యూని హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నియోజవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి కి కాలని వాసు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ముస్క ముత్తెన్న, డిష్ రవి అబ్రర్, ప్రశాంత్, శీను, దుర్గామాత కమిటీ సభ్యులు లింగన్న రామరాజు ఉమేష్ లక్ష్మి,గోదావరి,ప్రమీల నీలా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య,భీమ్గల్:**



భీమ్గల్ మండలం పురాణీపేట్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇప్పటి వరకు 24 క్యాంప్ లు విజయవంతంగా నిర్వహించామని, 25వ క్యాంప్ పురాణీపేట్ నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరంలో అర్థో, గైనిక్,జనరల్ మెడిసిన్, చిన్నా పిల్లలకు సంబంధించిన పిడియాట్రిక్,ఆలాగే సీజనల్ వ్యాధులు సేవలు ఉచితంగా అందిస్తామని ఈ అవకాశాన్ని గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొనే డాక్టర్లు డా.గాళ్ళ సూర్య నారాయణ,డా. ప్రదిప్తి, డా.వి జైపాల్,డా.అనిల్ కుమార్, డా.శ్రీకాంత్, తదితరులు ఉంటారని తెలిపారు.